**పత్రికా ప్రకటన** **తేది.06-04-2018.**

## <u>మత్తు మందు బిళ్ళలను ఇచ్చి ఒంటి మీద ఉన్న బంగారపు వస్తువులను దొంగిలించే నిందితురాలు అరెస్టు</u>

***ఆమె వద్ద నుండి 112 గ్రాముల బంగారం స్వాధీనం***

***విజయవాడ నగరంలోని గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌లలో -1 దొంగతనం కేసు***

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసులు నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.06.04.2018న వన్‌టౌన్ శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక మహిళను సిసిఎస్ పోలీసువారికి రాబడిన సమాచారం మేరకు అదుపులోకి తీసుకుని విచారించగా నిందితురాలు విజయవాడ బస్టాండ్ దగ్గర ఒక వృద్ద మహిళను మాయమాటలు చెప్పి ఆయుర్వేద హాస్పటల్‌కు తీసుకువెళ్ళి మంచి మందులు ఇప్పిస్తానని చెప్పి తీసుకు వెళ్ళి తేనెలో కలిపి మత్తుమందు బిళ్ళలను మింగించి ఆ వృద్ద మహిళ స్పృహకోల్పోయిన తరువాత ఆమె వంటి మీద ఉన్న బంగారపు వస్తువులను దొంగిలిస్తుందని వెల్లడి కావడంతో నిందితురాలిని అరెస్టు చేసి ఆమె వద్ద 112 గ్రాముల బంగారు నగలను స్వానం చేసుకోవడం జరిగింది.

విచారణలో..గుంటూరు జిల్లా, రాజాగారి తోటకు చెందిన పాతిన సురేఖ అలియాస్ బుజ్జి (33) టైలరింగ్ పనిచేస్తుంది ఇద్దరు పిల్లలు సంతానం తన భర్తకు మరియు తనకు గత కొంత కాలంగా పనులు సరిగా లేక పోవడంతో ఇల్లు గడవడం కష్టంగా ఉన్నందున తేలికగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకుని ఈ క్రమంలో సుమారు పదిహేను రోజుల క్రితం విజయవాడ సిటి ఆర్.టి.సి బస్టాండ్ వద్ద తిరుగుతుండగా ఉదయం సుమారు 11.00 గంటల సమయంలో ఫ్లాట్‌ఫారమ్ నెంబర్-1 దగ్గర సుమారు 70 స॥ల వృద్ద మహిళ ఆయాస పడుతు కుర్చుని ఉండగా ఆమె ఒంటిపైన బంగారం ఉండటం గమనించి ఆమె దగ్గరకు వెళ్ళి ఆమెతో మర్యాదగా మాట్లాడుతూ ఆమెతో మాటలు కలిపి మీకు ఆయాసం ఉన్నదికదా నీకు మంచి ఆయుర్వేద మందులు ఇప్పిస్తాను అని చెప్పి ఆ వృద్ద మహిళను సిటి బస్‌స్టాండ్ బయటకు తీసుకు వచ్చి అక్కడ నుండి ఆటోలో ఆమెను బందరు రోడ్డులోగల ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రికి తీసుకొని వెళ్ళి ఆమెను అక్కడ రిసెప్షన్ వద్ద కూర్చోపెట్టి ఓ.పి చీటీని తీసుకోని ఆ వృద్ద మహిళకు మందులు తీసుకొని వస్తానని చెప్పి వెళ్ళి తనతో తెచ్చుకున్న మత్తుమందు బిళ్ళలను తీసుకుని వచ్చి 5 మత్తు మందు బిళ్ళలను తేనెలో కలిపి వృద్ద మహిళకు తాగించి ప్రక్కనే ఉన్న ఒక చెట్టు క్రింద ఆమెను కుర్చోపెట్టగా కొంత సేపటికి వృద్ద మహిళ స్పృహకోల్పోయిన తరువాత ఎవరికి అనుమానం రాకుండా ఆమె ఒంటిపైన ఉన్నటువంటి బంగారపు వస్తువులను దొంగిలించి అక్కడనుండి ఉడాయించడం జరిగింది.

ఈ క్రమంలో భాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గవర్నర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసువారికి పంపగా సిసిఎస్ పోలీసువారు ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితురాలిని గుర్తించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.06.04.2018న వన్‌టౌన్ శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందుతురాలిని గుర్తించి అరెస్టు చేసి ఆమె వద్ద నుండి 112 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--